DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 30-03-2026

## పాలకుర్తిలో కుంటలను రక్షించాలి

- కట్టల ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి
- కుంటల ధ్వంసంతో ఉపాధి కోల్పోయిన మత్స్య కార్మికులు
- కోట్ల విలువైన భూములపై భూకబ్జాదారుల కన్ను

9





# మేడారంలో కొనసాగుతున్న మొక్కులు

- ఇబ్బందులు పడుతున్న భక్తులు
- జాతర తర్వాతా కూడా రద్దీ తగ్గలేదు
- అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు
- జంపన్నవాగులో నీటి కొరత
- పారిశుధ్య ఏర్పాట్లు కనిపించవు



మేడారం మహాజాతర ముగిసినా భక్తుల రాక మాత్రం కొనసాగుతోంది. జనవరిలో జరిగిన జాతరలో భారీ రద్దీ కారణంగా ఇబ్బందులు పడతామనే భావనతోఇప్పుడే భక్తులు మేడారాన్ని సందర్శిస్తున్నారు. పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు విడిదిగృహాల్లో బస చేసి, రెండు రోజుల పాటు ఉండి మొక్కులు సమర్పిస్తున్నారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, వనంపోతురాజును దర్శించుకుంటున్నారు. గద్దెల ప్రాంతం, ఐటిడిఏ క్యాంపు ఆఫీస్, చిలకలగుట్ట, చింతలక్రాస్ నుంచి వెంగ్లాపురం వరకు రోడ్లు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. చెట్ల కింద వాహనాలు నిలిపి వంటావార్పు చేసుకుంటూ భక్తులు విశ్రాంతి తీసుకుంటున్నారు.

8

ఏటూరునాగారం క్రైమ్,మార్చి 29, (డిడి9 వార్త)

## నమ్మి ఓట్లు వేసిన వారిపై దాడులు చేస్తారా?

9



- చేతనైతే మంచి పనులు చేయండి,బెదిరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు: బీపీ నాయక్
- బాధితుల పక్షాన న్యాయ పోరాటం చేస్తాం
- కార్యకర్తలకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుంది.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం... ప్రజలకు శాపం...



- అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు
- దుమ్ము ధూళితో రోగాల బారిన పడుతున్నవైనం
- సీసీ రోడ్డు వేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి

8

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో అసంపూర్తి రోడ్డు పనుల కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.






## పర్ణశాల వచ్చే భక్తులకు
# తప్పని సీత కష్టాలు

- గూగుల్ మ్యాప్ డైరెక్షన్లో అవస్థలు పడుతున్న భక్తులు
- పట్టించుకోని ఎండోమెంట్ అధికారులు పంచాయతీ అధికారులు

**మార్చ్ 29 డిడి వార్త దుమ్మగూడెం**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానానికి అనుసంధానమైనటువంటి పర్ణశాల రాములోరి వద్దకు ప్రతిరోజు వేలమంది భక్తులు వస్తుంటారు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. భద్రాచలం నుంచి పర్ణశాల వచ్చే భక్తులు చాలావరకు గూగుల్ మ్యాప్ డైరెక్షన్లో వస్తుంటారు. పర్ణశాల కు ఒక్క కిలోమీటర్ దూరంలో ఉన్నటువంటి సీతానగరం గ్రామానికి రాగానే గూగుల్ మ్యాప్ కుడి వైపుకు దారి చూపిస్తుంది. దీంతో ప్రతిరోజు నిత్యం భక్తులకు అవస్థలు తప్పడం లేదుకదా అదే దారిలో ముందు కెళ్లిన వాహనాలు కనీసం వెనక్కి తిరిగే పరిస్థితి కూడా ఉండదు . దీంతో భక్తులు నిత్యం నానా అవస్థలు పడడంతో పాటు సీత కష్టాలు తప్పడం లేదు. దీంతో భక్తులు ఆగ్రహానికి గురవుతున్నారు. మా వద్ద ఒక్కొక్క వాహనానికి పార్కింగ్ ఫీజ్ పేరిట 100 నుంచి 150 రూపాయలు వసూలు చేస్తూ ఏళ్ల తరబడి మా మీద ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నిస్తున్నారు ఏది ఏమైనా ఎండోమెంట్ అధికారులు గానీ పంచాయతీ అధికారులు కానీ గూగుల్ మ్యాప్ డైరెక్షన్ని మార్చాలని లేదా వేరే ప్రత్యామ్నాయ మార్గం చేయాలని భక్తులతో పాటు గ్రామస్తులు కూడా కోరుతున్నారు.




**– రాజేష్ భక్తుడు**

భద్రాచలం గుడిని దర్శించుకొని గూగుల్ మ్యాప్ డైరెక్షన్లో పర్ణశాల వెళుతున్నాం మార్గమధ్యలో కుడివైపుకు గూగుల్ మ్యాప్ డైరెక్షన్ ఇవ్వడంతో ముందుకు వెళ్ళాం దారి లేక గ్రామస్తులను అడిగితే ఇంకా ఒక కిలోమీటర్ వెళ్లి కుడివైపునకు తిరగాలని గ్రామస్తులు తెలపడంతో వాహనం కూడా వెనక్కి తిరగని పరిస్థితుల్లో నానా అవస్థలు పడ్డాం. సంబంధిత అధికారులు పట్టించుకోని మాలాంటి భక్తులకు సరైన మార్గం చూపాలి



**– కుమార్ సీతానగరం గ్రామస్థుడు**

ప్రతిరోజు వేలమంది సీతారామ భక్తులు పర్ణశాలకు వస్తుంటారు. ఇక్కడికి రాగానే గూగుల్ మ్యాప్ కుడి వైపుకి చూపించడంతో దారి తెలియక భక్తులు రాంగ్ రూట్ లో కి వెళ్లి నానా అవస్థలు పడుతున్నారు. ఇది చాలా కాలం నుండి జరుగుతుంది కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై సంబంధిత అధికారులు పట్టించుకుని భక్తులకు సరైన మార్గం చూపించాలి



## డా. అనూషను సన్మానించిన ఎల్లారెడ్డిపల్లి సర్పంచి

- పంచాయతీ కార్యదర్శి సేవలు అభినందనీయం
- ఎల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ భాష పోయిన పోశాలు యాదవ్

**డీ డీ 9 వార్త, ములుగు :**

తెలంగాణా రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులుశ్రీమతి డా. దనసరి.అనసూయ(సీతక్క) గారి ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులుపైడాకుల.అశోక్ సూచనల మేరకు వెంకటాపూర్(రామప్ప) మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాషబోయిన.పోశాలు యాదవ్, ఉప సర్పంచ్ పులి.నర్సయ్య ఆద్వర్యంలో డాక్టర్ పట్టా పొందిన ఆ గ్రామ వాస్తవ్యులు బైకాని.రాజయ్య కుమార్తె అనుషని సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే గత 3 సంవత్సరాల నుంచి ప్రభుత్వ కార్యదర్శిగా ఉద్యోగ సేవలు అందించి,బదిలీగా వెళ్తున్నకందిగొండ. రమేష్ని కూడా సన్మానించి,వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారితో పాటు గ్రామకమిటీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా సోదరీమణులు, యువజన నాయకులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కు కదలిరండి

- జిల్లా కార్మిక సంఘాల జాయింట్ సమావేశం పిలుపు.

**డిడి9వార్త / రామగుండం మార్చి 30:**

కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల సమావేశం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో కామ్రేడ్ ఈ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ఐ ఎన్ టీ యూసీ భూమల చందర్.. ఏఐటీయూసీ కడారి సునీల్.. సిఐటియు ఏ ముత్యం రావు.. టియుసిఐ తోకల రమేష్..ఐ ఎఫ్ టి యు బి అశోక్.. లు హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీన పెద్దపల్లి జిల్లాలో ఆల్ డిపార్ట్మెంట్లు, కంపెనీలు కార్క ణాలు, ఎన్టిపిసి, ఆర్ఎఫ్సిఎల్ ,సింగరేణి. అన్ని మండల కేంద్రాలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడులను. అమలు చేయడం లేదని ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్నికీ కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసుకొని కార్మిక వర్గాన్ని ఆదుకొని కార్మిక చట్టాలను కాపాడాలని కోరారు .ఈ సమావేశంలో జిల్లా కార్మిక సంఘాల ప్రతినిధులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, సిపెల్లి రవీందర్, ఈసంపల్లి రాజేందర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, రాజేశ్వరరావు, ఎడ్ల రవికుమార్, మట్ల సమ్మయ్య, చింతల శేఖర్. పాల్గొన్నారు.

## కమర్షియల్ గ్యాస్ సిలిండర్ కొరతతో కార్మికులు ఎదుర్కొంటున్న క్యాంటీన్ కష్టాలు..

- సంబంధిత అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలన్న నాగెల్లి..

**మణుగూరు.మార్చి 29 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. సింగరేణి కార్మికులు, అధికారుల సమిష్టి కృషి నడుమ ప్రతి ఏటా గణనీయమైన లాభాలు సాధిస్తున్న మణుగూరు సింగరేణి ఏరియా కు గ్యాస్ సంక్షోభం రానివ్వకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 ను ఆయన సందర్శించి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఎల్ పి జి కమర్షియల్ గ్యాస్ సరఫరా మణుగూరు




సింగరేణి ఏరియాకు సరిగా లేదని క్యాంటీన్ నందు బోజన సౌకర్యం నిలుపుదల చేశారని మెనూ ప్రకారం అందించే క్యాంటీన్ అల్పాహారాలను కుదించి ఉప్మా మాత్రమే వడ్డిస్తున్నారని నోటీస్ బోర్డు ద్వారా ముందస్తు సమాచారం లేకుండా గ్యాస్ కొరత ఉందని శనివారం నాడు క్యాంటీన్ బోజన టోకెన్ లు నిలుపుదల చేయడం తో క్యాంటీన్ భోజనం పై ఆధారపడిన కార్మికులు అర్ధాకలితో విధులు నిర్వహించారని తెలిపారు.కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన తెలియచేశారు. ఏరియాకు కమర్షియల్ గ్యాస్ కొరత ఉండడం వల్ల క్యాంటీన్ లలో కార్మికులకు ఉప్మా పంపిణీ చేస్తున్నారని ప్రతి రోజూ ఉప్మా తినడం వల్ల పోషక ఆహార లోపం సంభవించి కార్మికులు అనారోగ్య పాలు అయ్యే ప్రమాదం లేకపోలేదని ఆయన తెలిపారు.రవ్వ లో ప్రోటీన్, విటమిన్లు, ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల జీర్ణ సమస్యలు,మలబద్ధకం, చక్కర స్థాయిలు వేగంగా పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారని సంస్థ ప్రగతి, కార్మికుల ఆరోగ్య శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించి మెను ప్రకారం క్యాంటీన్ సేవలు కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, జంగం రాజ్ కుమార్, బోద్దుల ప్రవీణ్, కమటం పరమేష్ కుమార్, దాసముల ప్రవీణ్ కుమార్, పి కె నాగరాజు, చిరుత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అరైవ్ అలైవ్ ఫేజ్ 03 లో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం

**డిడి9వార్త / రామగుండం మార్చి 30:**

"అరైవ్ అలైవ్ ఫేజ్03"కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని రాంపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు గ్రామానికి వచ్చి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించగా,5 మందిని కేటరాక్ట్ శస్త్రచికిత్స కోసం రిఫర్ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని,సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని సూచించారు.అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు.రోడ్డు భద్రతపై,ట్రాఫిక్ నియమాల పాటింపు గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సురక్షిత ప్రయాణంపై సూచనలు చేశారు.

## ఆదివాసీ హక్కుల పోరాట నాయకుడు గొప్ప వీరయ్యపై అసత్య ఆరోపణలు ఆపాలి

**మంగపేట మార్చి 28డీడీ 9 వార్త**



ఆదివాసీ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు గొప్ప వీరయ్యపై చేస్తున్న అసత్య ఆరోపణలను తక్షణమే నిలిపివేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర డిమాండ్ చేశారు. 5వ షెడ్యూల్ ప్రాంతమైన మంగపేట మండలంలో ఏజెన్సీ చట్టాల అమలు, ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న మన్యసీమ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్యపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీ చట్టాలను కాపాడాల్సిన కొందరు నాయకులే వలస గిరిజనేతరులకు మద్దతు ఇవ్వడం విచారకరమని అన్నారు. కుమ్రం భీమ్, బిర్సా ముండా, సమ్మక్కసారక్క వంటి అమరుల త్యాగాలతో సాధించిన హక్కులను తమ స్వార్థం కోసం చెరిపేయాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. రాష్ట్రం మరియు దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ నాయకులు కులసంఘాల పేరుతో గిరిజన చట్టాలకు అడ్డుపడటం శోచనీయమని విమర్శించారు. మంగపేట మండలంలో ప్రభుత్వ భూములపై ఉన్న అక్రమణలను గుర్తించి, వాటిని ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం మరియు PESA చట్టం అమలులో ఉన్నప్పుడు గిరిజనులు మరియు గిరిజనేతరుల మధ్య భూ క్రయవిక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. చట్టాల అమలు కోరితే గొప్ప వీరయ్యను విమర్శించడం సరైన విధానం కాదని అన్నారు. అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసి, ఆయన రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రవర్తించడం తగదని తెలిపారు. నిజమైన అంబేద్కర్ వాదులు రాజ్యాంగానికి విధేయతతో ఉండాలని, కానీ కొందరు నాయకులు రాజ్యాంగం ఇచ్చిన ఆదివాసీ హక్కులను అడ్డుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడే నాయకులపై దాడులు లేదా ఆరోపణలు చేస్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతరుల స్థితిగతులపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు. గొప్ప వీరయ్య ప్రాంతానికి వలసగా వచ్చారా? లేక వలసవాదులే ఆదివాసీ ప్రాంతాల్లోకి వచ్చారా? అన్న విషయాన్ని ప్రజలు ఆలోచించాలని కోరారు. గొప్ప వీరయ్య గొడవలు సృష్టిస్తున్నారని చెప్పడం తప్పు అని, ఆయన తన సమాజం కోసం న్యాయబద్ధమైన పోరాటం చేస్తున్నారని స్పష్టం చేశారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా తెలుగు తమ్ముళ్ళ సంబురాలు

**డిడి9వార్త / రామగుండం మార్చి 30:**



ఈరోజు రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. గాంధీనగర్ టిఎన్ టి యూ సి,కార్యాలయంలో మరియు మెయిన్ చౌరస్తాలో జెండా ఆవిష్కరించటం జరిగింది. పార్టీ కార్యాలయంలో కే నిమ్మకాయల ఏడుకొండలు, మెయిన్ చౌరస్తాలో ముదిగంటి దామోదర్ రెడ్డి ఆవిష్కరించటం మహిళలు కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా పార్టీ సీనియర్ నాయకులు కనకం పోషమల్లు కామెర రాజబాబు ని సత్కారించడం జరిగింది. నిమ్మకాయల ఏడుకొండలు మాట్లాడుతూ..డాక్టర్ నందమూరి తారకరామారావు 1982 మార్చి 29 నాడు హైదరాబాదు నడిబొడ్డున తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొచ్చినటువంటి మహానుభావుడు అదేవిధంగా వారు చేపట్టినటువంటి అనేకమైన సంక్షేమాలు కిలో రెండు రూపాయలు బియ్యము జనతా వస్త్రాలు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు అదేవిధంగా ప్రతి పల్లెకి బస్సు సౌకర్యము కరెంటు సౌకర్యము అదే విధంగా రెండు జిల్లాలు దగ్గరగా ఉండాలనే భావంతో గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మించిన గొప్ప నాయకుడు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ఎన్ టి రామారావు అడుగుజాడల్లో నారా చంద్రబాబునాయుడు పార్టీని మోస్తూ ఈ రోజున అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను తలపెట్టినటువంటి గొప్ప ఘనుడు నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గోదావరిఖనిలో కోర్టుని నిర్మించినటువంటి మహానుభావుడు నారా చంద్రబాబునాయుడు అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలో తాగునీటిని కొరత తీర్చడం కార్పొరేషన్ కార్యాలయం నిర్మించినటం, కొత్త కూరగాయల మార్కెట్ నిర్మణం, అదే విధంగా వంద పడకల హాస్పిటల్ నిర్మించినటువంటి గొప్ప నాయకుడు అదే విధంగా తాగునీటి కోసము వేల మందికి ట్యాంకులు నిర్మించి తాగునీటి కొరత లేకుండా చేసినటువంటి నాయకుడు నారా చంద్రబాబునాయుడు వారి అడుగుజాడల్లో రామగుండం నియోజకవర్గ ముందుకు సాగుతుంది రాబోవు కాలంలో తెలుగుదేశం పార్టీ రామగుండం నియోజకవర్గంలో అధికారం చేపడుతుందని అదేవిధంగా నారా లోకేష్ బాబు యువకిశోరం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సభ్యత్వం నమోదు కార్డులపై ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా అదేవిధంగా కార్యకర్తల పిల్లలకు ఉచితంగా చదువు అదేవిధంగా ట్రస్టు క్యాన్సర్ హాస్పటల్ లో 10% డిస్కౌంట్తో ముందుకు తీసుకు వచ్చినటువంటి గొప్ప ఘనుడు నారా లోకేష్ బాబు అదేవిధంగా రానున్న కాలంలో నారా లోకేష్ నాయకత్వంలో మన మందరము కూడా ముందుండి నడవాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో నిమ్మకాయలు ఏడుకొండలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి, సింగరేణి కలెరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ముదిగంటి దామోదర్ రెడ్డి టిఎన్టియుసి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు కార్పొరేషన్ అధ్యక్షులు, కోండి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి, బేక్కం వీరేందర్ టి ఎన్ ఎస్ ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి,నా రెడ్డి స్వరాజ్యం రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, కూసి నర్మదా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు, మాటేటి లక్ష్మి మహిళా అధ్యక్షురాలు, గుండబోయిన ఓదెలు సీనియర్ నాయకులు,చిటికెల రాజలింగం, సంఘం రాజు, వాజిద్, సుందిళ్ల స్వామి, ఇందారం జి,రాజబాబు. తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో తుడుం దెబ్బ ఉద్యమాన్ని ఆపలేరు

**మంగపేట మార్చి 28డీడీ 9 వార్త**

భద్రాద్రి జిల్లా నుండి మహబూబాబాద్ జిల్లా లో గూడూరు వస్తున్నా ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ దారం రమేష్ ముక్తిరాజు మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం కోసం వెళ్తున్న సమయంలో, బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆదివాసుల హక్కులను అణచివేయడం, వారి గొంతును నొక్కివేయడం దురదృష్టకరం. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో అనుమానాలు కలిగిస్తాయి. ఆదివాసుల హక్కులను కాలరాయడానికి జరుగుతున్న కుట్రలను తక్షణమే ఆపాలి. అక్రమ అరెస్టులను వెంటనే రద్దు చేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం



## టి యు ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులుగా పోరిక గోవింద్ నాయక్

**డీ డీ 9 వార్త, ములుగు :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం ములుగులో జిల్లా కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులుగా పోరిక గోవింద్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా చంటి భద్రయ్య ఉపాధ్యక్షులుగా కుంట ఏడుకొండలు , ముంజాల బిక్షపతి లను నియమించడం జరిగింది.మిగతా పాత కమిటీ యధావిధిగా కొనసాగును ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఉద్యమాన్ని సరియైన మార్గంలో మరింత ఉధృతం చేస్తూ ముందుకు తీసుకొని వెళ్లేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరంతరం పోరాటం చేయాలని సూచించారు.నా నియామకానికి సహకరించిన ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబ రావు ఉమ్మడి జిల్లా మహిళా చైర్మెన్ కాంధికట్ల జయ, మహిళా నాయకురాళ్ళు సంధ్యారెడ్డి , బత్తుల రాణి , అబ్బా గోపాల్ రెడ్డి , దగ్గు ప్రభాకర్ రావు , మెడుదుల వెంకన్న , చందూలాల్ , సురేష్ , బోరాల రాజేశ్వర్ రావు , సర్దార్ పాషా, గాదె శ్రీనివాస చారి , పప్పు వెంకట రెడ్డి ,వాసుదేవమూర్తి , ఉట్ల మోహన్ ,దేవిరెడ్డి మధుసూధనరెడ్డి , ఎండి అక్బర్ , మారాటి రవీందర్ ,చుక్క గట్టయ్య , జరుపుల రమేష్ , చిగురు దేవేందర్ , గుండె సరోజన ,వెంకన్న , ఆనంద్ ,యాకుబ్ పాషా , రేల శ్రీను ,ప్రసాద్ , కోమురే రమేష్ ,కంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# 44 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా
# అంబరాన్నంటిన తెలుగు తమ్ముళ్ల సంబరాలు

- తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసిన మండల అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు



**మార్చ్ 29 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న ఎన్టీ రామారావు చేత స్థాపించబడిన ఒక ప్రధాన ప్రాంతీయ పార్టీ అని ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చాలా చురుకుగా పనిచేస్తుందని ఈ తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మ గౌరవం నినాదంతో స్థాపించబడిన ఈ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత విజయవంతమైన పార్టీగా ఐదుసార్లు మెజార్టీ సాధించిందని కొమరం దామోదర్ రావు అన్నారు ప్రస్తుతం ఈ పార్టీకి నారా చంద్ర బాబు నాయుడు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారని ఆయన తెలిపారు. 1982లో ఎన్టీ రామారావు స్థాపించిన ఈ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యం తెలుగు ప్రజల సంక్షేమం ఆత్మగౌరవం కాపాడడం కోసం బడుగు బలహీన వర్గాల కోసం మరియు యువతకి రాజకీయాల పట్ల ఆసక్తి కలగడం కోసం పార్టీ స్థాపించడం జరిగిందని దామోదర్ అన్నారు. ఈ పార్టీ విప్లమాత్మక రాజకీయాలకు నాంది పలికిందని అన్నారు. ఈ పార్టీ ఆవిర్భవించిన తర్వాత తెలుగు నాట ఎన్నోసంచలన నిర్ణయాలు తీసుకొని ప్రజల హృదయాల్లో ఎన్.టి.రామారావు చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అంతేకాకుండా విద్యావంతులకు దళితులకు బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడంలో ఈ పార్టీ మొదటి స్థానాన్ని పొందుతుందని ఆయన తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ సమావేశం జరుపుకోవడం ఆనందకరమని అన్నారు ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. చరిత్రలో ఒక ప్రాంతీయ పార్టీ నాలుగున్నర శతాబ్దాల ప్రయాణం అంటే ఓ సంచలనమే అని ఆయన అభిప్రాయపడ్డారు. బలమైన జాతీయ పార్టీలే కాలంతో పాటు మారలేక కొత్త తరాల్ని ఆకట్టుకోలేక కనుమరుగైపోతున్న కాలంలో ఒక ప్రాంతీయ పార్టీ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని 44వ వసంతంలోకి అడుగుపెట్టడం అంటే మామూలు విషయం కాదని. అందులోనూ దాదాపుగా సగం కాలం ప్రతిపక్ష హోదా లోను ఉన్న టిడిపిను ప్రజలు ఎవ్వరు మర్చిపోలేదని అన్నారు. గత ప్రభుత్వం జగన్ హయాంలో టిడిపి పార్టీని నామరూపాలు లేకుండా చేయడానికి చంద్రబాబును తప్పుడు కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టిన పార్టీ నాయకుల్లో గానీ కార్యకర్తల్లో గాని టిడిపి క్యాడర్ చదరకుండా సమ్మెట దెబ్బలతో రాటు తేలినట్టు మరింత ఉత్సాహంతో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం దామోదర్ రావు తో పాటు రాష్ట్ర పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి ఎం సుభాషిని సీనియర్ నాయకులు కొడాలి సుబ్బారావు తాళ్లూరు వీర్రాజు వెంకటేశ్వరరావు కెల్లా వేణు నెల్లూరు వీర్రాజు కల్లూరి ప్రసాద్ సొంది వీరస్వామి కోర్స లక్ష్మయ్య జీరి సత్యనారాయణ పిల్లకా నాగేందర్ రెడ్డి ముద్దకూరి వేణు తదిరదులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

- వైద్య పరీక్షలు నిర్వహించిన శంకర కంటి ఆసుపత్రి
- ఉచిత కంటి శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చినందుకు ట్రస్ట్ అధ్యక్షులు మహేష్ నాయక్ వారిని అభినందించారు




డీ డీ 9 వార్త, ములుగు :

2932025 ఆదివారం రోజున ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో ఎన్.ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు అందులో 98 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 57 మందికి ఆపరేషన్ అవసరం అని నిర్ధారించి వారిని సమస్త వారు ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన బస్సులో హైదరాబాదు శంకర ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసి మరియు అద్దాలు సమకూర్చి మరియు ఉండడానికి భోజనం అన్నియు సమస్త వారు సమకూర్చుతారు. మరియు ఆపరేషన్ అయిపోయిన తరువాత ప్రత్యేకమైన బస్సులో తిరుగు ప్రయాణం కూడా కల్పిస్తున్నాము. ఇటువంటి మంచి కార్యక్రమానికి సహకరించిన ప్రజలందరికీ మరియు ఇంత మంచి సిబిరాన్ని అందించిన శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ యాజమాన్యానికి ట్రస్ట్ చైర్మన్ మహేష్ నాయక్ పత్తిపల్లి ధన్యవాదాలు తెలిపారు.



# వాజేడు మండలంలో 500 మహిళలకు ఎన్ఐఓఎస్ పరీక్షలు విజయవంతం

**వాజేడు, మార్చి 29, (డీడీ9 వార్త):**

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్) ఆధ్వర్యంలో వాజేడు మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన 27 పరీక్ష కేంద్రాలలో వయోజన విద్య పొందిన మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 500 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాజేడు మండలం ఎమ్పీపీఎస్ మురుమూరు కాలనీ గ్రామంలోని పరీక్ష కేంద్రాన్ని ఉల్లాస్ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణ బాబు, డిపిఎం కమలా, ఎంఈఓ టి వెంకటేశ్వర్లు, సర్పంచ్ మడకం సుభద్ర సందర్శించారు. వారు పరీక్షల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎం సతీష్, వీఓఏలు సంధ్యారాణి, జయలలిత, సీసీలు మల్లీశ్వరి, సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు మరియు ఎమ్పీపీఎస్ మురుమూరు కాలనీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు లో వైభవంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు..

**మణుగూరు.మార్చి 29**
**( డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లో ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట అడహాక్ కమిటీ సభ్యులు వట్టం నారాయణ దొర పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీని అన్న నందమూరి తారక రామారావు గారు 1982 మార్చి 29 న స్థాపించారని,తెలుగు వారి ఆత్మగౌరవం అనే నినాదంతో స్థాపించబడిన ఈ ప్రాంతీయ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో విజయవంతమైన పార్టీగా అయిదు సార్లు మెజారిటీ సాధించిందని ఆయన అన్నారు.పార్టీ స్థాపన యొక్క లక్ష్యాలను, వాటి ఆశయాలను ప్రతి కార్యకర్త స్మరించుకోవాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వట్టం నారాయణ దొర, సమితి సింగారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బచ్చల భారతి, మరియు మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.





# కలాం ఫౌండేషన్ గ్రామీణ గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో కలాం ఫౌండేషన్ అధ్యక్షులు సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేయబోయే గ్రామీణ గ్రంథాలయానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం పోటీ పరీక్షలకు గాను పుస్తకాలు అందజేయడం జరిగింది. అలాగే హైదరాబాద్ పట్టణానికి చెందిన ఈటీవీ సీనియర్ రిపోర్టర్ రజాక్ సైతం పుస్తకాలు అందజేసి సహకరించారు.

# నామినేటెడ్ పోస్టులను ఉద్యమకారులకు ఇవ్వాలి

- ముంజల బిక్షపతి గౌడ్



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుడు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూములు 25 వేల రూపాయల పింఛన్ హెల్త్ కార్డులు ఇవ్వాలని ముంజల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉద్యమకారులకు నామినేట్ పోస్టులు ఇవ్వాలని మంజాల డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలుపరచాలని ముంజల డిమాండ్ చేశారు హైకోర్టు తీర్పు ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. వచ్చే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో కూడా ఉద్యమకారులకు న్యాయం చేయాలని ముంజల అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించనిచో ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని ముంజల అన్నారు.



# లక్ష్మీదేవి పేటలో నీటి సమస్య లేకుండా చూస్తాం

- సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్

**డీ డీ 9 వార్త, ములుగు :**

లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ పరిధిలోని 99 రోజుల ప్రణాళికలో భాగంగా 12 వార్డులలోని నీటి సమస్యలను పర్యవేక్షిస్తూ నివారణ మార్గాన్ని అధికారులకు సూచిస్తున్న సర్పంచ్ బొమ్మకంటి వంశావతిరమేష్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామంలో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా ఉండాలని, ఇంటింటికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కొండ తిరుపతి పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

# ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వాజేడు, మార్చి 29 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామంలో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షుడు గుడివాడ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా పార్టీ స్థాపకుడు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి గుడివాడ సత్యనారాయణ మాట్లాడారు. తెలుగు దేశం పార్టీ స్థాపన నుంచే ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని, అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ ఐక్యతను, శక్తిని ప్రతిబింబిస్తాయని పేర్కొంటూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దానిశెట్టి ఆంజనేయులు, కార్యదర్శి బచ్చు శ్రీనివాస్, తోట దక్షిణమూర్తి, ఎట్టి సదానందం, తుమ్మ జగను, తుమ్మ నాగేశ్వరావు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రామప్ప ను సందర్శించిన అస్ట్రియా దేశస్తుడు



**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని అదివారం రామప్ప దేవాలయంను అస్ట్రియా దేశానికి చెందిన సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు బద్రు, దశరథం, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# ఉచిత కంటి పరీక్షల శిబిరం – పసరలో నేడు నిర్వహణ



**గోవిందరావుపేట, మార్చి 28 (డిడి 9 వార్త):**

మండలంలోని పసర గ్రామంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నేడు (సోమవారం) నిర్వహించనున్నట్లు పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. ఎస్ఎస్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో నైపుణ్యం గల స్పెషలిస్ట్ నేత్ర వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు, కళ్లద్దాలు అందజేయనున్నారు. ఐ క్యాంపు ఏర్పాట్లను ఎస్ఐ తాజుద్దీన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యంగా డ్రైవర్లు, అలాగే ఎక్కువసేపు సెల్‌ఫోన్ వినియోగం వల్ల కంటి చూపు తగ్గిన వారు ఈ శిబిరాన్ని తప్పక వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, డీఎస్పీ కిషోర్, సీఐ దయాకర్ ఆదేశాల మేరకు, దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని, ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ శిబిర సమాచారం ప్రతి ఒక్కరికీ చేరేలా చేసి, అర్హులైన వారందరూ తప్పకుండా పాల్గొనాలని సూచించారు.

# అనంతారం గ్రామంలో బాలమేళా సంస్కరణ కార్యక్రమం



**కరకగూడెం మార్చి 29, డి డి 9 వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో బాలమేళా సంస్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థుల్లో మంచి సంస్కారం, క్రమశిక్షణ మరియు భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఇంచార్జ్ కల్లెం వెంకటరెడ్డి, సరస్వతి శిశు మందిర్ జిల్లా ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్, సరస్వతి శిశు మందిర్ సెక్రటరీ శ్రీనివాస్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు విద్యార్థులకు నీతిమూల్యాలు, దేశభక్తి మరియు భారతీయ సంస్కృతి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సర్పంచ్ పాయం కృష్ణవేణి, ఉప సర్పంచ్ పూజారి వెంకన్న, అత్తే నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ అత్తే సత్యనారాయణ, పసునూరి అంజయ్య, అత్తే సారయ్య అలాగే తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సరస్వతి శిశు మందిర్ నిర్వాహకులను గ్రామ ప్రజలు అభినందించారు.

# ఆదివాసి ముద్దుబిడ్డ మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య పై తప్పుడు ఆరోపణలు చేసిన

- **కాంగ్రెస్ పార్టీ నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఖబడ్దార్**
- **అంటున్న మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు**



**మంగపేట మార్చి 29డీడీ9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని మన్యసీమ భవనంలో మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసి మాట్లాడుతున్న మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య మాట్లాడుతూ

ప్రభుత్వ గిరిజన చట్టాలు అమలు కాకుండా అడ్డుపడి ఆదివాసి గిరిజనులను మోసం చేసి భూములు పట్టలు వేసుకున్న దొంగ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఖబర్దార్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు తప్పు చేయడం బాధ్యత గొప్ప వీరయ్య తప్పు చేయడు మంగపేట మండలం షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతం గిరిజన ప్రాంతం దశాబ్దాలుగా గిరిజనులను మోసం చేయడం గిరిజన గిరిజననేతలు అన్నదమ్ముల ఎలాగా అవుతారు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు చెప్పాలి 23 రెవెన్యూ గ్రామాలలో గిరిజనులు లేరు అంటూ 1973 నుండి గిరిజనులపై హైకోర్టులో సుప్రీంకోర్టులో కేసు నమోదు చేయడం అన్నదమ్ముల్లాగా ఎలా అవుతారు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పేరుతో గిరిజనులకు చందవలసి భూములు నీవు పట్టా చేసుకోవడం అన్నదమ్ములగా ఎలా అవుతారు గొప్ప వీరయ్య ఒక ఉపాధ్యాయుడు అయి ఉండి భారత రాజ్యాంగం ప్రభుత్వ గిరిజన చట్టాలు అమలు చేయాలని పనిచేస్తున్నాడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు నీకు ఇక్కడ రైతు హక్కు లేకున్నా భూములు పట్టా ఎలాగా చేసుకున్నావు మీ కాంగ్రెస్ పార్టీ తప్పులు గొప్ప వీరయ్య భయపెట్టినందున గొప్ప వీరయ్య పై తప్పుగా రాస్తావా స్థానిక ఎస్సైలకు తహసిల్దార్లకు తప్పుడు సమాచారం. గొప్ప వీరయ్య పై ఇవ్వడం తెలుసా తప్ప భారత రాజ్యాంగం ఏమి చెప్పుతుంది ఎప్పుడు అయినా ఆలోచన చేయలేదు గిరిజనుల భూములు దోచుకోవడం నేర్చుకున్నారు గత 20 సంవత్సరముల నుండి గొప్ప వీరయ్య పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు కానీ ఏయే రోజున నిజం వాస్తవము నిరూపించలేదు గొప్ప వీరయ్య అనే వ్యక్తి తప్పు చేయలేదు తప్పు చేయడు కూడా వారికి ఆలోచన లేదు మంగపేట మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కొంతమంది మాల కులం వారు అక్రమము ఆక్రమించుకొని ఐదు లక్షలకు 10 లక్షలకు 20 లక్షలకు 30 లక్షలకు 40 లక్షలకు అమ్ముకోవడాని బయట పెట్టిన గొప్ప వీరయ్య పై చెప్పడం నేర్చుకున్నాం తప్ప ఆరోపణలు చేయడం నేర్చుకున్నారు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అంటారు అంబేద్కర్ జైపాల్ సింగ్ రాజ్యాంగ నిర్మాతల హక్కులు ప్రభుత్వ చట్టాలు అమలు కాకుండా అడ్డుపడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆదివాసి హక్కుల సమాజానికి తొక్కి ఆదివాసి విలువైన హక్కు అణగతొక్కి పైకి మంచివాడిగా అటన మాకు లేదు ఎన్ని దొంగ పనులు చేశావు మాకు తెలియదా 1359 పస్లీ గిరిజన చట్టాల ప్రకారము వరంగల్ జనగాం నుండి పత్రిక ప్రకటన ఇస్తే చెల్లుబాటు అవుతుంది గిరిజన ప్రాంతంలో ఉండి పత్రిక ప్రకటన ఇస్తే చెల్లదు 1359 పస్లీ గిరిజన చట్టం ప్రకారము చెట్టుపల్లి వెంకటేశ్వర్లు గిరిజన ప్రాంతంలో నిషేధింపబడ్డారు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు నీవు గిరిజనులకు చేసిన మంచి పనులు చూపించు గెద్దిన ప్రాంతము అక్రమముగా వివాసము ఉండి గిరిజనుడై గొప్ప వీరయ్య పై తప్పుగా మాట్లాడుతున్నావు అంటే పెద్ద దొంగ అని తెలిసిపోతుంది 20 సంవత్సరముల నుండి గొప్ప వీరయ్య పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు కానీ ఒకరోజు గొప్ప వీరయ్య తప్పు అంటూ నిరూపించలేదు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు చెప్పుకోవడం తప్ప ఏమి లేదు గిరిజనులను మోసం చేయడం జరిగిన చట్టాలు అమలు కాకుండా మోసం చేయడం నీ జీవితం 1986 1987 సంవత్సరంలో ఎన్టీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1/59,1/70 గిరిజన చట్టాలు రద్దు చేయాలి అన్నవారు మహానుభావుడు ఎలా అవుతారు అంటున్న మన్యసీమ పరిరక్షణ సమితి డోలు రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆకతిరుమలరావు,తోలేం సుధాకర్, గొప్ప చంద్రకాంత్, పున్నెం రాములు, అనేబోయిన సమ్మయ్య, చాద హరిబాబు, దళిత సంఘం నాయకులు పరీక శ్రీను, గుగ్గిళ్ళ సురేష్, మన్య సీమ పరిరక్షణ సమితి మహిళ నాయకురాలు ఇరుప అరుణ, తొలేం సౌమ్య, పులుసు సావిత్రి, కుమారి, లావణ్య, సంధ్య, జ్యోతి, రజిని, మన్య సీమ మండల నాయకులు తాటి నాగరాజు, కొమరం రవి, జబ్బ నరేష్, చీమల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# వయోజనులకు ' ఉల్లాస్ ' అక్షరాస్యతా పరీక్షలు..

- **నవభారత సాక్షరత మూల్యాంకన పరీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్..**

**మణుగూరు.మార్చి 29 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా సమితి సింగారంలో ' ఉల్లాస్ నవభారత సాక్షరత ' మూల్యాంకన పరీక్షలు ఆదివారం నాడు నిర్వహించారు. ఒకటవ వార్డు, వాగు మల్లారం, అశోక్ నగర్ లోని వి వో ఏ కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పరీక్షా కేంద్రాలను సందర్శించి అభ్యర్థులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. వయోజనులు అక్షరాస్యులుగా మారినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,VOA లు వరలక్ష్మి,తంగెళ్ళ పద్మ,OB శ్యామల, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకుబ్ అలీ, ద్వాలి తదితరులు పాల్గొన్నారు.



### ఏప్రిల్ 4 న మణుగూరులో జరుగు
# యుద్ధ వ్యతిరేక శాంతిర్యాలిని జయప్రదం చేయండి..

- అఖిలపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల పిలుపు..



**మణుగూరు.మార్చి 29 (డి డి 9వార్త)**

ఏప్రియల్ 4 న సాయంత్రం 5 గంటలకు మణుగూరు లో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని మణుగూరు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ప్రజలను కోరారు. ఆదివారం మణుగూరు లోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ, ప్రపంచ వనరుల మీద ఆధిపత్యం కోసం, ముఖ్యంగా ఆయిల్ నిక్షేపాల మీద ఆధిపత్యం కోసం ఆయిల్ నిల్వలు ఉన్న దేశాలపై ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, ఐక్యరాజ్య సమితి నిబంధనలను ధిక్కరిస్తూ, ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా దాడులు నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగానే గతంలో ఇరాక్, వెనుజులా తదితర దేశాలపై దాడులు నిర్వహించిందన్నారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై ఏకపక్షంగా యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని కుటుంబంతో సహా చంపడమే కాకుండా ఆ దేశ ముఖ్య నాయకత్వాన్ని, పసిపిల్లలను చంపిందన్నారు. ఈ యుద్ధం వలన ఆయా దేశాల ప్రజలే కాకుండా ప్రపంచ ప్రజలు కూడా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఈ యుద్ధ ప్రభావం మన భారతదేశంపై కూడా పడుతుందన్నారు. ఇప్పటికే ఈ యుద్ధం పేరుతో గ్యాస్, డీజిల్, పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతతో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు జీవించలేని దుర్భర పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కావున ఈ యుద్ధాన్ని వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కావున ఏప్రియల్ 4 న సాయంత్రం మణుగూరు లో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సరెడ్డి. పుల్లారెడ్డి, డి. సుధాకర్(Cpi), నెల్లూరు. నాగేశ్వరరావు(Cpm), ఏ. చంద్రారెడ్డి (న్యూడెమోక్రసీ), ఎం. మోహన్ రావు(Mcpi (u), ఆర్. మధుసూదన్ రెడ్డి, (సిపిఐ ఎంఎల్ ప్రజాపందా), ఎండి రఫీ (ముస్లిం మిల్లత్ కమిటీ), గడ్డం. వెంకటేశ్వర్లు (ఏఐటియుసి), ఎస్. సాంబశివరావు(citu), ఎస్ డి. నాజర్ పాషా(Iftu), ఎం. రాజేందర్(tuci), పి. ఆదిలక్ష్మి (పి ఓ డబ్ల్యు) మాట్లాడారు. ఈ సమావేశంలో ఎండి. సర్వర్, ఎస్. వెంకట్రావు, బొల్లం. రాజు, దుర్గం. ప్రణయ్, మంగీలాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# అన్నారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- గంగారం అభివృద్ధికి ప్రగతిబాటలో సర్పంచ్
- ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి
- రోడ్లు – తాగునీరు – పారిశుధ్యం – ఆరోగ్యంపై దృష్టి

**ఏటూరునాగారం క్రైమ్ మార్చి 29,(డిడి9వార్త)**

అన్నారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ బడే రజిత - రాంబాబు ప్రారంభించారు. గంగారం గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

గ్రామ అభివృద్ధి కోసం ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేపడుతున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రస్తుతం రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. వేసవిలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామంలో మౌలిక సదుపాయాలపై ఫోకస్ పెట్టినట్లు పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా ఆర్ & బి రోడ్ నుంచి పెద్ద చెరువుకు వెళ్లే దారి దయనీయంగా ఉండేది. ఇప్పుడు సీసీ రోడ్డుతో కాలనీవాసులు, రైతులకు భారీగా ప్రయోజనం కలగనుంది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంతో సుమారు 25 కుటుంబాలు ఇక్కడ స్థిరపడ్డాయి. ఈ రహదారి వారికి, అలాగే చెరువుకు వెళ్లే రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది. గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామని సర్పంచ్ తెలిపారు. అందరి సహకారంతో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముజాఫర్, గౌరబోయిన బిక్షపతి, మేస్త్రీలు రాములు, గురువయ్య, రాము, రమేష్, ఎం.డి ఖలీల్, సురేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### విజేతలకు ప్రైజ్ మనీ అందజేసిన
# ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు

- పాల్గొన్న క్రీడా నిర్వాహకులు విజేతలు



**బోనకల్,మార్చి 29,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నియోజకవర్గాలు వైరా మధిర,గంపలగూడెం వత్సవాయి మండలాలకు సంబంధించిన కబడ్డీ క్రికెట్ పోటీలు దాతల సహకారంతో కందుల పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ క్రికెట్ ,కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు,చెన్నా భాను చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందజేయడం జరిగింది, నిర్వాహకుడు కందుల పాపారావు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు, సహజమని గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులు ఇలాంటి అవకాశాలు వినియోగించుకొని వారిలో ఉన్న క్రీడా ప్రగతిని బయటకు తీసుకురావడంతో పాటు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఈ క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ నాయకులు మారుపల్లి ప్రేమ్ కుమార్,గేమ్స్ ఆర్గనైజింగ్ చేసిన వేల్పుల రమేష్ ,మరిది వీరబాబు,షేక్ నాగుల్ మీరా,సురేష్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపై తమ్ముడి ప్రేమ

- స్మారకార్థం ఉచిత కంటి పరీక్షలు
- మల్లంపల్లిలో 98 మందికి వైద్య పరీక్షలు



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు మండలం పత్తిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నునావత్ మహేష్ నాయక్ తన అన్న నునావత్ సారయ్య స్మారకార్థం ఎన్.ఎస్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించడం జరిగింది. తన అన్న అంటే అతడికి అమితమైన ప్రేమ. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేని మహేష్ నాయక్, ఎన్.ఎస్ చారిటబుల్ ట్రస్టు బ్యానర్ పై పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు సంకల్పించారు. అందులో భాగంగానే మల్లంపెల్లిలో శంకర కంటి ఆసుపత్రి వైద్యుల తో సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతూ తన అన్న పేరు పైన పేద ప్రజలకు సేవలు అందిస్తామని మహేష్ నాయక్ పేర్కొన్నారు.




# అసెంబ్లీ ఘటనపై చర్యల కోసం పోలీసులకు ఫిర్యాదు

**జనగామ మార్చి 29(డిడి 9వార్త )**

లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రావణ్ కుమార్‌కు నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఫిర్యాదు చేశారు. ఈ రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి, అవమానకరంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. ఈ ఘటన దళిత సమాజాన్ని అవమానపరిచినట్టుగా భావిస్తున్నామని, కౌశిక్ రెడ్డి పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, SC సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్, PACS డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు సింగరేణి OC 2 లో ఘోరప్రమాదం

- డంపర్ టైర్ పేలి ఒకరు మృతి,నలుగురికి తీవ్ర గాయాలు..

**మణుగూరు.మార్చి 29 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ఏరియాలోని సింగరేణి OC2 గనిలో విషాదకర ప్రమాదం చోటుచేసుకుంది. విపిఆర్ కంపెనీకి చెందిన ఓబీ పనుల్లో భాగంగా నిలిపి ఉంచిన డంపర్ వాహనం టైర్ ఆకస్మికంగా పేలడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురు కార్మికులు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే--- ఉదయం షిఫ్ట్‌లో టైర్ సమస్య తలెత్తడంతో డంపర్‌ను అక్కడే నిలిపివేశారు. అనంతరం బ్రేక్‌డౌన్ అయిన డంపర్‌ను రిపేర్ చేస్తుండగా అకస్మాత్తుగా టైర్ బ్లాస్ట్ కావడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన మరియు గాయపడిన కార్మికులు అందరూ బీహార్ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.





## కొత్తూరులో మానవత్వం చాటిన అజీమ్..

- ప్రభుత్వం చేయాల్సిన పని... వ్యక్తిగతంగా చేస్తున్న అజీమ్!
- అభాగ్యులకు అండగా నిలుస్తూ మానవత్వానికి కొత్త అర్థం
- కొత్తూరు పోలీస్ సమక్షంలో కుటుంబ సభ్యులకు వృద్ధున్ని అప్పగింత
- వ్యవస్థల వైఫల్యాల మధ్య వెలుగుతున్న సేవా దీపం
- 70 మందికి పైగా బాధితులకు సహాయం...
- అధికారులకు సవాల్‌గా అజీమ్ సేవలు
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయొద్దు... యువత మారాలి: అజీమ్ హెచ్చరిక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి29):::**

18 నెలలుగా గుజరాత్ నుంచి దారితప్పి తిరుగుతున్న మతిస్థిమితం లేని వృద్ధుడిని "నాకెందుకు?" అని పక్కన పెట్టకుండా... ఓపికతో వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు అప్పగించిన గొప్ప మనసు!

పోలీసుల సమక్షంలో తప్పిపోయిన వృద్ధుడిని కుటుంబ సభ్యులకు చేర్చడం అభినందనీయం. ఇప్పటికే 70 మందికి పైగా వృద్ధులు, చిన్నపిల్లలు, దిక్కులేని అభాగ్యులకు సొంత ఖర్చులతో సహాయం చేస్తూ... మానవత్వాన్ని నిలబెట్టిన సేవా భావం! కొత్తూరు వ్యాపారవేత, పత్రిక విలేఖరి ఎండి అజీమ్ మరియు వారి బృందానికి కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలని, వారిని ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు



## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్

**పాలకుర్తి మార్చి 29(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గాయల సోమశేఖర్ వారంరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం,నిత్యావసరాలు,కూరగాయలను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ మాట్లాడుతూ తండ్రిని కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్నారులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తోంది వారి విద్య ఆరోగ్యం భవిష్యత్తు కోసం అవసరమైన సహాయం అందిస్తూ అనాథ భావన తొలగించే దిశగా ట్రస్ట్ పనిచేస్తోంది తెలపడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందించిన సంతోషిమాత జ్యువెల్లెర్స్ అధినేత చారగొండ్ల స్పందన శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం... ప్రజలకు శాపం...

- అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు
- దుమ్ము ధూళితో రోగాల బారిన పడుతున్నవైనం
- సీసీ రోడ్డు వేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో అసంపూర్తి రోడ్డు పనుల కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు నెలల క్రితం మొదలుపెట్టిన రోడ్డు పనులను ఇంతవరకు పూర్తి చేయకపోవడం పట్ల ప్రజల ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండు కోట్ల రూపాయలకు పైగానే సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించగా కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నారు. వెంకటాపూర్ చిల్పూర్ ప్రధాన రహదారి నుండి అమరావతి స్కూల్ వరకు సిసి రోడ్డు వేయడం జరిగింది. అలాగే అమరావతి పాఠశాల నుండి పాలంపేట రోడ్డు వైపు మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వరకు సిసి రోడ్డు వేయడం జరిగింది. అయితే సదరు కాంట్రాక్టర్ అంబేద్కర్ సెంటర్ నుండి పాలంపేట ప్రధాన రహదారి వరకు రోడ్డును తవ్వకం జరిపి కంకర పూసి వదిలివేయడం జరిగింది. ఈ రోడ్డుపై ప్రయాణం చేసే ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఏర్పడ్డాయి. కొద్ది రోజులకు తిరిగి కంకర ను రోలింగ్ చేసి చూర పోసి వదిలేయడం జరిగింది. ప్రస్తుతం రోడ్డు వేయకుండా వదిలి వేయడంతో ఆ రోడ్డుపై వెళ్లే వాహన చోదలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వివిధ రకాల వాహనాలు పోతుండడంతో దుమ్ము దూలి లేసి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కాంటాక్ట్ చేత సిసి రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సమాజంలో కులం పేరుతో అలజడి సృష్టించడం మానుకోవాలి

- బీపీ నాయక్ తీరు మార్చుకోవాలని నాయకుల హితవు



**బోనకల్,మార్చి 29,(డీడీ9 వార్త):**

శ్రీరామనవమి సందర్భంగా బోనకల్లు లోని బోస్ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న రామాలయం వద్ద,బోస్ బొమ్మ శుభ్రపరచుటకు వెళ్లిన 12వ వార్డు నెంబర్ భర్త షేక్ బాజీని బోసు బొమ్మను శుభ్రం చేయవద్దని ఇష్టం రాజశేఖర్ అడ్డుకొన్న సంఘటనను కులాల మధ్య జరిగిన సంఘటనగా కుల ప్రస్తావన తీసుకొచ్చి అభండాలు సృష్టించడం సరికాదని ఆదివారం బోనకల్ గ్రామంలో గుండపనేని సుధాకర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఖండించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇష్టం పద్మ,బాజీ,తన తండ్రీ గుంటూరు తమ ఇంటి మీదకు వచ్చి దౌర్జన్యం చేశారని జరగని సంఘటనను జరిగిన సంఘటనగా సృష్టించడం ఇది సమాజ అభివృద్ధికి మంచిది కాదన్నారు,సమాజంలో ప్రజలు కుల మతాలకు అతీతంగా కలిసికట్టుగా జీవిస్తున్నారని అలాంటి వారిపై విద్వేషాలు విధంగా పిచ్చేశ్వరరావు రెచ్చగొట్టడం తగదన్నారు,జరుగుతున్న సంఘటనలు ప్రజలందరూ చూస్తున్నారని వారికి ఎవరు ఏమిటో తెలుసన్నారు,

ఇప్పటికైనా ఇటువంటి తప్పుడు సమాచారాన్ని వీడియోలను క్రియేట్ చేసి పంపటం మానుకోవాలని గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొంఢ,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు గుండపనేని సుధాకర్ రావులు తీవ్రంగా ఖండించారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తెల్లూరి రమేష్,సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు,ఉప్పర శ్రీను ,బిజెపి నాయకులు గుగులోతు నాగేశ్వరరావు,గంగుల నాగయ్య, టిడిపి నాయకులు గంగుల శ్రీనివాసరావు,వార్డు మెంబర్లు మరీదు శేషు,అంతోటి సునీత,ఎస్.కె చిన్న మీరా,జరపల లావణ్య,జ్యోతి,నౌసిన్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





## మేడారంలో కొనసాగుతున్న మొక్కులు

- ఇబ్బందులు పడుతున్న భక్తులు
- జాతర తర్వాతా కూడా రద్దీ తగ్గలేదు
- అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు
- జంపన్నవాగులో నీటి కొరత
- పారిశుధ్య ఏర్పాట్లు కనిపించవు

**ఏటూరునాగారం క్రైమ్,మార్చి 29, (డిడి9 వార్త)**

మేడారం మహాజాతర ముగిసినా భక్తుల రాక మాత్రం కొనసాగుతోంది. జనవరిలో జరిగిన జాతరలో భారీ రద్దీ కారణంగా ఇబ్బందులు పడతామనే భావనతో ఇప్పుడే భక్తులు మేడారాన్ని సందర్శిస్తున్నారు. పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు విడిదిగృహాల్లో బస చేసి, రెండు రోజుల పాటు ఉండి మొక్కులు సమర్పిస్తున్నారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, వనంపోతురాజును దర్శించుకుంటున్నారు. గద్దెల ప్రాంతం, ఐటిడిఏ క్యాంపు ఆఫీస్, చిలకలగుట్ట, చింతలక్రాస్ నుంచి వెంగ్లాపురం వరకు రోడ్లు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

చెట్ల కింద వాహనాలు నిలిపి వంటావార్పు చేసుకుంటూ భక్తులు విశ్రాంతి తీసుకుంటున్నారు. జంపన్నవాగులో నీటి కొరత

జంపన్నవాగులో నీటి కొరత తీవ్రంగా ఉంది. ఎండ తీవ్రత, వర్షాల లేమితో నీటి ప్రవాహం తగ్గిపోయింది. పుణ్యస్నానాల కోసం వాగులోకి దిగుతున్న భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి నీటినే తలపై చల్లుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కటే నీళ్ల ట్యాంక్ ఉండటంతో వేలాది మంది భక్తులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. మరిన్ని నీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం ఆరోపణలు

మేడారానికి వచ్చే భక్తుల సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జాతర సమయంలో కూడా ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ & బి శాఖల పనితీరుపై విమర్శలు వచ్చాయి. జాతర తర్వాత పరిస్థితిని పూర్తిగా వదిలేశారని భక్తులు అంటున్నారు. తాగునీరు, రోడ్లు, ఇతర సౌకర్యాల విషయంలో సరైన ఏర్పాట్లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే శానిటేషన్ సిబ్బంది మాత్రం నిరంతరం సేవలందిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు.



## నమ్మి ఓట్లు వేసిన వారిపై దాడులు చేస్తారా?: ఓ తల్లి ఆవేదన

**బోనకల్,మార్చి 29,(డీడీ9 వార్త):**

12 వ వార్డు బోసు బొమ్మను శుభ్రం చేసే విషయంలో మహిళా అని చూడకుండా నోరు పారేసుకున్న వార్డు మెంబర్ భర్త వీధి రౌడీలను పిలిపించి కులం పరంగా చిన్నచూపు చూస్తూ దూషించిన వైనం, వ్యతిగత విషయాలపై మహిళా అని చూడకుండా బూతు పురాణంతో బెదిరించి భౌతికంగా లేకుండా చేస్తాం, మాకు ఉప సర్పంచ్ కొండ అండ ఉంది,వ్వరూ ఏమ్ పీకలేరు అంటూ రెచ్చిపోయిన ఎర్ర శ్రీను ,తన వెనుక ఉన్న వారి తీరును బీపీ నాయక్ తీవ్రంగా ఖండించారు.ఎన్నికల సమయంలో కాళ్ల మీద పడి ఓట్లు అడిగిన సంగతి మరిచిపోయే, గుండాలతో దాడులు , బెదిరింపులు చేస్తున్నారని అంటూ ఆ తల్లి కన్నీళ్లు పెట్టుకున్నట్లు నాయక్ తెలిపారు గతంలో ఎన్నడూ లేని విధంగా రౌడీలా ప్రవర్తించడం ఏమిటీ అని ప్రశ్నించారు. ఇక్కడ ప్రశాంతంగా ఉండలేకపోతున్నామని, భయంతో ఉండాల్సిన పరిస్థితులు సృష్టిస్తున్నారని అన్నారు.ఈ సంద్భంగా రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ బాధిత మహిళ వారి కుటుంబీకులతో మాట్లాడి, జరిగిన దౌర్జన్యం గురించి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుంది. ప్రశాంతమైన గ్రామంగా పేరున్న బోనకల్ లో గుండాగిరిని పెంచి పోషిస్తే చూస్తూ ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు ఊరుకునేది లేదు అన్నారు,బాధితుల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని, బోనకల్ గ్రామ మహిళలు, నా ఆడపడుచులు, నా అక్కచెల్లెళ్ళు, నా తల్లులు జాలి గుండె గలవారని, గతంలో ఓడిపోయిన వ్యక్తిని ఆదరించడం కోసం నమ్మి ఓట్లు వేస్తే వాళ్ళ పట్ల యముడిలా ప్రవర్తించడం సరైన చర్య కాదని అన్నారు. చేతనైతే మంచి పనులు చేయండి.మంచి పని చేస్తే అభివృద్ధి పనులకు మద్దతు ఇస్తాం. కాదు అని అరాచక పాలనా చేసిన,మహిళలను వేధిస్తే న్యాయ పోరాటం చేస్తూ, ప్రజా కోర్టు లో దోషులుగా నిలబెడతాము అని తీవ్రంగా హెచ్చరించారు. ఈ తాజా పరిస్థితులను గురించి కాంగ్రెస్ పార్టీ అధిష్టనానికి ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తామని మహిళలకు, ప్రజలకు,కార్యకర్తలకు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి భూక్యా బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, నాయకులు జ్వాలా, వేణు గోపాల్, చందు, సీనియర్ నాయకులు వెంకన్న, పున్నయ, యువకులు రమేష్ నాయక్, కిషోర్, సుమన్, తరుణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**అశ్వాపురం,మార్చి 29,(డిడి9 వార్త)**

అశ్వాపురం మండల కేంద్రంలో ఆదివారం తెలుగు దేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గల స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు... ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు... ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు, మేజర్ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ మాట్లాడుతూ... ముందుగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి..పార్టీ ఒక రాజకీయ వేదిక మాత్రమే కాదు ఇది కొట్లాది మంది తెలుగు వారి ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం అన్నారు...సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు.. అనే నినాదంతో ఎన్టీఆర్ ప్రజల్లోకి వెళ్లిన తీరు భారత రాజకీయాల్లో ఒక అరుదైన ఘట్టం అన్నారు.. పేద వారికి కూడు,గూడు,గుడ్డ ఇవ్వాలనే ఆయన సిద్ధాంతాన్ని సదా పాటిస్తున్నామని,టీడీపీ ఆవిర్భావం తర్వాతనే సమాజంలో అణగారిన, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందన్నారు. దేశానికి సంక్షేమం పరిచయం చేసింది మన పార్టీ అన్నారు.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ ఈ పండుగ సందర్భంగా ప్రతి కార్యకర్తకు పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరి గంగా భవాని, కంసాని సురేష్, టీడీపీ వాసు, రాయల అరుణ, ఆచంట అనిత, సాయి ప్రకాష్, కొర్లకుంట శ్రీనివాస్, మల్లెల రమణ, త్రివేణి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కుంటలను రక్షించాలి





- **కుంటల ధ్వంసంతో ఉపాధి కోల్పోయిన మత్స్య కార్మికులు**
- **కోట్ల విలువైన భూములపై భూకబ్జాదారుల కన్ను**

**పాలకుర్తి మార్చి 29(డిడి 9 వార్త)**

పాలకుర్తి ప్రాంతంలో కుంటలను రక్షించాలనే డిమాండ్ రోజురోజుకీ పెరుగుతోంది కుంటలు ధ్వంసం అవుతున్నాయని కుంటల భూములను ఆక్రమించేందుకు కొంతమంది పెత్తందారులు ప్రయత్నం చేస్తున్నారని పాలకుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని మైదాకు కుంట, శంకర దేవి కుంట, కోనమ్మకుంట, ఎర్రమల్లయ్య కుంటలను స్థానిక సొసైటీ సభ్యులు సందర్శించారు ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ మైదాకు కుంటను గత రెండు సంవత్సరాల క్రితం స్థానిక భూస్వాములు పెత్తందారులు కట్టను ధ్వంసం చేశారని మత్తడిని పూర్తిగా తొలగించారని తెలిపారు దీనిపై అప్పట్లో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు కుంట కట్టను ధ్వంసం చేయడం మత్తడిని తొలగించడంతో కుంటలో నీరు లేకుండా పోయిందని దీంతో కొందరు భూస్వాములు భూమిని ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని తెలిపారు శంకర్ దేవి కుంటలో ప్రైవేటు వ్యక్తులు బోర్లు వేసి నీటిని తోడేసారని గుంతలలో నీళ్లు లేకుండా నీటిని తరలిస్తున్నారని దీంతో చేపలు పెంచుకునే అవకాశం లేకుండా పోతుందని వారు తెలిపారు కుంట భూములను ఆక్రమించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు కోనమ్మ కుంటలో కుంట కట్టను జెసిబి పెట్టి తొలగించారని మత్తడి భాగాన్ని తగ్గించి నిర్మాణం చేశారని దీనితో కుంటలో నీళ్లు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు ఎర్ర మల్లయ్య కుంటను కూడా కుంటకట్టను తొలగించారని దీంతో ఆ భూములు కూడా ఆక్రమణ గురయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు పాలకుర్తిలో అన్ని కుంటలను కొందరు భూస్వాములు ఆక్రమించారని గుంటకట్టలను ధ్వంసం చేశారని వాటిపై పూర్తి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కుంట కట్టలను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు శాటిలైట్ సర్వే చేసి హద్దులు నిర్ణయించాలన్నారు మత్స్య వృత్తిపై ఆధారపడిన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని కుంటలను మత్స్య వృత్తిని రక్షించాల్సిన అవసరం ఉందని అందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ముదిరాజ్ సంఘం మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు మామిండ్ల రమేష్‌రాజా మామిండ్ల యాకయ్య దుంపల సంపత్ విలేకరుల తో మాట్లాడారు ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకారులు ముదిరాజ్ సంఘం నాయకులు వందమందికి పైగా మత్స్య కార్మికులు పాల్గొన్నారు

# ఎల్బీ స్టేడియంలో మెరిసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **వాలీబాల్ & షటిల్‌లో అద్భుత ప్రదర్శన...**

**మణుగూరు.మార్చి 29 (డి డి 9వార్త)**

హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహిస్తున్న "Telangana Legislators' Sports and Cultural Meet - 2026 (1st Edition)" కార్యక్రమంలో భాగంగా నేడు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన వాలీబాల్ మరియు షటిల్ విభాగాల్లో పాల్గొని తన అద్భుతమైన ప్రతిభతో అందర్నీ ఆకట్టుకున్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..

ప్రజా ప్రతినిధులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా సమాజంలో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని తెలిపారు. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఆరోగ్యకరమైన జీవన విధానానికి దోహదపడటమే కాకుండా పరస్పర స్నేహభావాన్ని కూడా పెంచుతాయని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా ప్రజల్లో క్రీడలపై ఆసక్తి మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.






# అసైన్మెంట్ ద్వారా సాగు చేస్తున్న ఆదివాసీలకు పట్టాలు మంజూరు చేయాలి..

- **.జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ..**

**మార్చి 29 డిడి 9 వార్త**
**వెంకటాపురం.**




ఆదివారం వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీ లో ముఖ్య కార్యకర్తల సమావేశం ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర హాజరై మాట్లాడుతూ.ఐదవ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములపై ఆదివాసులకే పూర్తి హక్కు ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ జీవో వెంటనే అమలు చేసి, అసైన్మెంట్ కు వీలైన ప్రభుత్వ భూములపై అర్హత కలిగిన ఆదివాసులకు ఆ భూమి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 76 సాదా బైనామా లోసుగులను తెలుసుకొని గిరిజనేతరులు ఆదివాసి భూములను విక్రయాలు జోరుగా చేస్తున్నారని ధ్వజమెత్తారు ,ఏజెన్సీ ప్రాంతంలో సాదా బైనామా జీవో 76 కి గిరిజనేతరులకు నిబంధనలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.1996 సం"లో ఆదివాసీలకు పట్టాలు కొంతమందికి మాత్రమే అసైన్మెంట్ చేశారని అప్పటినుండి నేటి వరకు అసైన్మెంట్ జీవో తీసుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ లో రెవెన్యూ అధికారులు గిరిజనేతరుల దగ్గర నుండి ముడుపులకు ఆశపడి ప్రభుత్వ భూములు గిరిజనేతరులకు హక్కు పత్రాలు మంజూరు చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సాదా బైనామ జీవో76 తో గిరిజనేతర్లకు భూములపై హక్కు కల్పించొద్దని ఆయన డిమాండ్ చేశారు .రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ జీఓ వెంటనే విడుదల చేసి,ఆదివాసి సాగు చేస్తున్న భూములకు హక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమరంభీమ్ కాలని ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు.